మందులు నిండుకున్నాయి..!

సీహెచ్‌సీలో పారాసిటమాల్ తప్ప ఏవీ దొరకని వైనం

- అప్పులు తెచ్చి అరకొరగా అందజేస్తున్న వైద్యులు
- అత్యవసర మందుల సంగతి అంతే..
- వైద్యశాఖ తీరుపై మండిపడుతున్న ప్రజలు



నేలకొండపల్లి సీహెచ్‌సీ

నేలకొండపల్లి: ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్తే జేబులు గుల్లవుతాయని ప్రభుత్వాస్పత్రులకు వెళ్లే రోగులకు అక్కడ ఎదురయ్యే సమస్యలకు రోగం ఎక్కువయ్యేలా ఉంది. నేలకొండపల్లి కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో మందుల కొరత వెంటాడుతోంది. వందల రకాల మందులు ఉండాల్సిన దవాఖానాలో కేవలం ఒక్క రకం మాత్రమే అందుబాటులో ఉండి, మిగతా మందులు నిండుకున్నాయి. ప్రతీ రోజు ఈ ప్రాంతంలోని వివిధ గ్రామాల నుంచి దాదాపు 300 మంది రోగాలతో ఆస్పత్రికి వస్తున్నారు. కానీ ఇక్కడ మాత్రం మందులు లేమీ రోగులను వెక్కిరిస్తుంది. సెంట్రల్ డ్రగ్స్ నుంచి సీహెచ్‌సీకి మందులు సరఫరా చేయాల్సి ఉండగా కానీ నెల రోజుల నుంచి మందుల సరఫరా లేదు.

కంటికి కనిపించని ఇంజక్షన్లు..

ప్రస్తుతం ఆస్పత్రిలో ఒక్క పారాసిటమల్ మాత్రలు తప్పా మరే ఇతర మందులు లేవు. యాంటిబయటిక్, జలుబు, దగ్గు, నొప్పులకు, గ్యాస్‌లకు సంబంధించిన మందులు, సూదులు ఒక్కటి కూడా లేవు. ఇక కుక్కకాటు, తేలు, పాము కాటుల సమయంలో వేసే ఇన్ఫెక్షన్ కాకుండా వేసే ఇంజక్షన్లు కంటికి కనిపించటం లేదు. చివరకు ఐవీ సెట్స్ లేవు. అంతే కాదు, కనీసం ల్యాబ్ రిపోర్లను అందించే పేపర్ లేని దుస్థితిలో ప్రభుత్వ దవాఖానా ఉంది ఇదే అదునుగా భావించి ప్రతీ కేసును ప్రథమ చికిత్స చేసి ఖమ్మం రిఫర్ చేస్తూ చేతులు దులుపుకుంటున్నారని పలువురు మండిపడుతున్నారు.

అప్పులు తెచ్చి.. అరకొరగా ఇస్తూ..

ఆస్పత్రిలో మందులు లేక రోగులు పడుతున్న బాధలు చూడలేక. స్థానిక వైద్యులు జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ డిస్ట్రిబ్యూటర్ వద్ద దాదాపు రూ.1 లక్ష వరకు వెచ్చించి మందులను రోగులకు అరకొరగా అందిస్తున్నారు. చేసేది లేక తెచ్చిన మందులను సర్దుతున్నారు. సగం మందులు రోగులు బయట మెడికల్ షాపులో తెచ్చుకోవాల్సి వస్తుందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సీహెచ్‌సీకి ప్రతీ ఏటా రూ.5 లక్షల బడ్జెట్ రావాల్సి ఉంది. కానీ గత రెండేళ్ల నుంచి బడ్జెట్ రావటం లేదు. దీంతో వైద్యాధికారులు పరపతి ఉపయోగించి మందులను అప్పులు తెచ్చి వెళ్లదీస్తున్నారు. బడ్జెట్ లేక ఉన్న జనరేటర్‌ను కూడ డీజీల్ పోసి వినియోగించుకోలేని దుస్థితిలో హాస్పిటల్ కొనసాగుతుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని, ఇక్కడ రోగం నయం సంగతి దేవుడెరుగు ముందు ఆస్పత్రిలో సరిపడా మందులు ఉంచాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

బడ్జెట్ వస్తుందన్నారు.

ప్రస్తుతం అత్యవసరంగా కల్లూరు ఆస్పత్రి నుంచి మందులను తెప్పిస్తున్నాం. బడ్జెట్ త్వరలోనే వస్తుందన్నారు. నేలకొండపల్లి సీహెచ్‌సీకి అత్యధికంగా రోగులు వస్తున్నారు. మందుల కొరత లేకుండా చూసేందుకు తగిన చర్యలు తీసుకుంటాం.

– రాజశేఖర్, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి, ఖమ్మం

క్లుప్తంగా

దంచికొట్టిన వర్షం..



ప్రభుత్వాస్పత్రి ఆవరణలో నిలిచిన నీరు

నేలకొండపల్లి: మండలంలోని వివిధ గ్రామాల్లో ఆదివారం వర్షం దంచికొట్టింది. ఎండలతో ప్రజలు ఉక్కపోతకు ప్రజలు అవస్థలు పడుతుండగా వాతావరణంలో మార్పులు వచ్చి వర్షం కురవటంతో చల్లబడటంతో ప్రజలకు ఊరట కలిగింది. పలు గ్రామాల్లో పత్తి చేలలో నీరు నిలిచింది. చేలలో నీరు నిలిచిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రక్తంతో చిత్రపటం గీసిన అభిమాని



రాంబాబు చిత్రపటంతో సునీల్‌కుమార్..

రఘునాథపాలెం: పలుసేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న వ్యాపారవేత్త జేవీడీ అధినేత డాక్టర్ కుంచపు రాంబాబు చిత్రపటాన్ని మండలంలోని పంగిడి గ్రామానికి చెందిన జె.సునీల్ కుమార్ తన రక్తంతో గీసి అభిమానాన్ని చాటుకున్నాడు. అందుకోసం తన రక్తాన్ని నిపుణుల ద్వారా తీయించి అది గడ్డకట్టకుండా రసాయనాన్ని కలిపి, కళాకారుడు చంటి సహకారంతో చిత్రపటాన్ని గీయించారు. ఈ మేరకు రాంబాబు జన్మదినం సోమవారం సందర్భంగా ఈ చిత్రపటాన్ని అందిస్తారని తెలిపారు.

సంతాపం



సంతాపం తెలుపుతున్న నాయకులు

ఖమ్మం మామిళ్లగూడెం: ప్రముఖ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నూకల నరేష్‌రెడ్డి మృతిపై ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామ్‌రెడ్డితో పాటు అంతర్జాతీయ గాంధీ పథం అధ్యక్షుడు డాక్టర్ బూసిరెడ్డి శంకర్‌రెడ్డి సంతాపం తెలిపారు. ఈ మేరకు పీఎంగూడెంలో నూకల నరేష్‌రెడ్డి భౌతికకాయాన్ని సందర్శించి పూల మాలలు వేసి నివాళులర్పించారు. వారి వెంట డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్, భద్రాచలం రివర్‌సైడ్ రోటరీ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ మడిపెద్ది రమేష్, కోశాధికారి ధనకొండ రాఘవయ్య పాల్గొన్నారు.

మహాసభను జయప్రదం చేయండి

తిరుమలాయపాలెం: ఈ నెల 20న మండలంలోని పిండిప్రోలు గ్రామంలో జరిగే సీపీఎం మండల మహాసభలను జయప్రదం చేయాలని పార్టీ మండల కార్యదర్శి కొమ్ము శ్రీను పిలుపునిచ్చారు. ఆదివారం పిండిప్రోలులో పార్టీ మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. పార్టీ మండల కమిటీ సభ్యులు పద్మనాభుల సుధాకర్, పప్పుల ప్రసాద్, మహేందర్, మాజీ సర్పంచ్ అంగడి వీరస్వామి, గ్రామశాఖ కార్యదర్శి దొడ్డ లింగస్వామి, నాయకులు రామనబోయిన రవి, పప్పుల ఉపేందర్, పిట్టల పాపారావు, చామకూరి వీరన్న, దొండేటి నిర్మల్ రావు తదితరులు పాల్గొన్నారు.

ఐఎన్‌టీయూసీని బలోపేతం చేయాలి



మాట్లాడుతున్న కొత్తా సీతారాములు

ఖమ్మంవన్‌టౌన్: ఐఎన్‌టీయూసీని జిల్లావ్యాప్తంగా బలోపేతం చేయాలని జిల్లా అధ్యక్షుడు కొత్తా సీతారాములు అన్నారు. ఆదివారం నగరంలోని సంజీవరెడ్డి భవన్‌లో నగర అధ్యక్షుడు నరాల నరేష్‌నాయుడు ఆధ్వర్యంలో జిల్లా సివిల్ సప్లయి హమాలీ యూనియన్ కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా నలుమూలల నుండి అంజిరెడ్డి, గోవిందరావుల నాయకత్వంలో 250 హమాలీలు ఐఎన్‌టీయూసీ చేరారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ కమర్తపు మురళి, పమ్మి వెంకటేశ్వరరావు, పాల్వంచ క్రిష్ణ, తలారి రాములు, ఫజల్, సంగయ్య, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

హమాలీల అక్రమ బదిలీలను ఆపాలి



మాట్లాడుతున్న నాగేశ్వరరావు

ఖమ్మం సహకారనగర్: ఎఫ్‌సీఐ గోడౌన్ హమాలీల అక్రమ బదిలీలు ఆపాలని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఆదివారం నగరంలోని నిర్వహించిన హమాలీల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... హమాలీల అక్రమ బదిలీలు ఆపాలని, అదే విధంగా అందరిని ఒకే సారి బదిలీ చేయకూడదన్నారు. గత 40 ఏళ్ల అనేక ఇబ్బందులను ఎదుర్కొని, ఎఫ్‌సీఐ సంస్థని నమ్ముకుని జీవిస్తున్న కార్మికులను బదిలీ చేయడం అనేది అత్యంత దుర్మార్గమని, బదిలీలను వెంటనే నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. తిరుపతిరెడ్డి అధ్యక్షత వహించిన సభలో యర్రా శ్రీకాంత్, కల్యాణ వెంకటేశ్వరరావు, వై.విక్రమ్, టి.విష్ణువర్ధన్, మల్లికార్జున్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించకుంటే ధర్నాలే..



మాట్లాడుతున్న మల్లయ్య

రఘునాథపాలెం: పంచాయతీల్లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సమ్మె సమయంలో ప్రభుత్వం, మంత్రులు ఇచ్చిన హమీలను తక్షణం అమలు చేసి సమస్యలను పరిష్కరించకుంటే నిరసనలు, ధర్నాలకు దిగుతామని పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు పిట్టల మల్లయ్య అన్నారు. ఆదివారం రఘునాథపాలెంలో జరిగిన కార్మికుల మండల జనరల్‌బాడీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం, మంత్రులు ఆరోజు పెండింగ్ సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని, పంచాయతీ సిబ్బందికి ఉన్న పెండింగ్ సమస్యలు పరిష్కరించాలన్నారు. దసరా పండుగ సందర్భంగా పెండింగ్‌లో ఉన్న జీతాలు మొత్తం చెల్లించాలని ఇప్పటికే కలెక్టర్ కలిసి వినతి పత్రం ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు బానోత్ మంగీలాల్, రాందాస్, మండల కార్యదర్శి రాజగోపాల్, నాయకులు లింగయ్య, రాము, సీతారాములు, మధు, ఉపేందర్, కళావతి, విజయలక్ష్మి, బద్రు, ధర్మేంద్ర, ప్రసాద్, వెంకటేష్ రమేష్ పాపయ్య తదితరులు పాల్గొన్నారు .

వైభవంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠ..



పూజలు నిర్వహిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

ఖమ్మంఅర్బన్: నగరంలోని 10వ డివిజన్ చైతన్యనగర్ బైపాస్ రోడ్డు పక్కన నూతనంగా నిర్మించిన శ్రీ ధర్మశాస్తా దేవాలయంలో ఆదివారం అంగరంగవైభవంగా ధ్వజస్తంభం (ప్రతిష్ఠ) నిలబెట్టుట, అయ్యప్ప స్వామి వారి పంచలోహ విగ్రహం పోత కార్యక్రమంలు ఘనంగా నిర్వహించారు. కేరళ నంబూద్రి వారిచే నిర్వహించిన పూజా, హోమం పూజలు అనంతరం భారీ క్రేన్ సహాయంతో మొదటి అంతస్తులో ధ్వజస్తంభం ప్రతిష్ఠ పూర్తి చేశారు. ఇందుకోసం భక్తుల నుండి బంగారం, వెండిని సేకరించి వాటి ద్వారా ఆలయ ప్రాంగణంలోనే కరిగించి పంచలోహంతో స్వామి వారి విగ్రహంను పోత పోసినట్లు దేవాలయ కమిటీ చైర్మన్ మేకల హనుమంతురావు తెలిపారు. ఈ వేడుకల్లో మేయర్ పునుకొల్లు నీరజ, కార్పొరేటర్లు చావా మాధురి నారాయణరావు, సరిపుడి రమా సతీష్, చిరుమామిళ్ల లక్ష్మినాగేశ్వరరావు, దండా జ్యోతి రెడ్డి, మాజీ డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, ఆలయ కమిటీ సభ్యులు అట్లూరు మధు, టి.వి.పుల్లంరాజు, సరిపుడి నాగేశ్వరరావు, వేజెల్ల రవీంద్రబాబు, గోపి సందేష్, వల్లభనేని రామారావు, తదితరులు పాల్గొన్నారు. ఈ వేడుకలన్నీ పూజ గురువు బ్రహ్మశ్రీ పాకతిల్లం నారాయణన్ నంబూద్రి ఆశీస్సులతో దామోదరన్ నంబూద్రితో కేరళ సాంప్రదాయ పద్ధతిలో పంచలోహ విగ్రహం పోత, ధ్వజస్తంభం ప్రతిష్ఠ వేడుకలను నిర్వహించారు.

నిత్యావసర సరుకుల పంపిణీ



సరుకులు అందజేస్తున్న ఫౌండేషన్ సభ్యులు

ఖమ్మం మామిళ్లగూడెం: మున్నేరు వరద బాధితులకు స్కార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఖమ్మం ఎంబీ గార్డెన్స్‌లో నిత్యావసర సరుకులతో పాటు భోజన, వాటర్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... వరద బాధితులతో పాటు పేద ప్రజలకు అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు చంద్రమోహన్, గోపాలకృష్ణ, అశోక్, సైదిరెడ్డి, భిక్షం, నాగిరెడ్డి, ఉపేందర్, నాగార్జున, శ్రీను, నాగరాజు, రామయ్య, రాజ తదితరులు పాల్గొన్నారు.

వాలీబాల్ పోటీల్లో ప్రతిభ

ఖమ్మం సహకారనగర్: ఇటీవల రాజమండ్రిలో నిర్వహించిన సీబీఎస్‌ఈ క్లస్టర్ అండర్–17బాయ్స్ టోర్నమెంట్ వాలీబాల్ పోటీల్లో తమ పాఠశాల విద్యార్థులు ద్వితీయ బహుమతి గెలుచుకున్నారని గోర్కి స్కూల్ కరస్పాండెంట్ పి.గోర్కి ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు బహుమతులు అందుకోగా విద్యార్థులను ప్రిన్సిపాల్ రాజన్ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు అభినందించారు.



బహుమతులు అందుకుంటున్న విద్యార్థులు

హెచ్‌బీఏ2 పరీక్షలతో తలసేమియా నిర్మూలన



అవగాహన కల్పిస్తున్న రమణ

ఖమ్మంవైద్యవిభాగం: వివాహానికి ముందు తలసేమియా నిర్ధారణకు హెచ్‌బీఏ2 (ఎలక్ట్రో పొరెసిస్) పరీక్షలను తప్పనిసరిగా చేయించుకోవాలని, ఈ పరీక్షలతోనే ఈ వ్యాధిని శాశ్వతంగా నిర్మూలించగలుగుతామని హెమటాలజీస్ట్ డాక్టర్ దండమూడి రమణ అన్నారు. ఆదివారం ఖమ్మంలోని ఓ హోటల్‌లో సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో తలసేమియా, సికిల్‌సెల్‌పై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరు తమ బాధ్యతగా రక్తదాతలను తీసుకొచ్చి రక్తదానం చేయించాలన్నారు. ప్రభుత్వాలు, దాతలు ముందుకొచ్చి సాయం అందిస్తేనే తలసేమియా చిన్నారులను ఆదుకోవడంతో పాటు వ్యాధిని నిర్మూలించవచ్చన్నారు. ఈ సదస్సులో వైద్యులు డాక్టర్ డి.నారాయణమూర్తి, డాక్టర్ జితేందర్, డాక్టర్ మురళీకృష్ణ, డాక్టర్ సరిత, మమత హాస్పిటల్ డెంటల్ మెడికోస్, సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ బాధ్యులు పి.పావని, పి.అనిత, పి.రవిచందర్, పి.ఉదయ్‌భాస్కర్, ఎస్.ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై ఆందోళనలు చేయాలి



మాట్లాడుతున్న విక్రమ్

ఖమ్మంమయూరిసెంటర్: ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఆందోళనలు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.విక్రమ్ పిలుపునిచ్చారు. ఆదివారం నగరంలోని ఎస్‌ఎస్‌టీ రోడ్డులో 51, 52 డివిజన్ల పార్టీ శాఖ మహాసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నగరంలో వీధి దీపాలు వెలగడం లేదని, డ్రెయినేజీ, అంతర్గత రోడ్లు అధ్వానంగా ఉన్నాయన్నారు. వీటి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని, రోడ్డును విస్తరించడం ద్వారా పాత బస్టాండ్ నుంచి కొత్త బస్టాండ్‌కు ప్రయాణం సులభతరమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ టూటౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, నాయకులు ఎస్‌కె బుడేన్, మాజీ కౌన్సిలర్ నర్రా రమేష్, దేశ్ల వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ఖమ్మంఅర్బన్: నగరంలోని ఒక ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం సత్తుపల్లి బండి శోభనాచలం హై స్కూల్ 1989– 90 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 35 సంవత్సరాల తర్వాత వారంతా కలసి పాత జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు. బుల్లితెర నటుడు చక్రి పాల్గొని వారితోపాటు సందడి చేశారు. ఈ సందర్భంగా ఆర్గనైజర్ షాద్బాషాను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు లక్ష్మీ సుచరిత, శారద, మాధురి, రోజా, రమణి, సరోజిని, విజయలక్ష్మి, పుష్పరాజు, జగదీష్, శ్రీనివాస, భద్ర, కొత్తూరు రమేష్ సరికొండ మాధవరాజు సైదులు, దావాలి, తుటారి నరసింహారావు, సుభాని, కంచర్ల గోపి పాల్గొన్నారు



సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు

నగరంలో సినిమాలు

తిరుమల	దేవర
వినోద	దేవర
సాయిరాం	స్వాగ్
ఆదిత్య	జోకర్, దక్షిణ, రాంనగర్ బన్ని
శ్రీనివాస	సత్యం సుందరం

- ఖమ్మం గాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	70	బచ్చలికూర	3
వంకాయ	56		20
బెండకాయ	36	పాలకూర	3
పచ్చిమిర్చి	30		20
కాకర	46	చుక్కకూర	3
బోడ కాకర	130		20
బీర	48	తోటకూర	3
దొండ	54		20
పొట్లకాయ	60	గోంగూర	5
చిక్కుడు	60		20
గోరుచిక్కుడు	36	మెంతికూర	2
క్యాబేజీ	26		20
క్యాలీఫ్లవర్	35	కొత్తిమీర	1
ఆలుగడ్డ	40		50
చామగడ్డ	50	పుదీన	1
క్యారెట్	58		25
క్యాప్సికం	70	-ఖమ్మం వ్యవసాయం	

అమ్మవారికి ప్రత్యేక పూజలు

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. ఆదివారం అమ్మవారు ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేకంగా పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు చోట్ల అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

– సాక్షి నెట్‌వర్క్



తిరుమలాయపాలెం: ఎదుళ్లచెరువులో..



ఖమ్మంగాంధీచౌక్: స్తంభాద్రి ఆలయంలో సంతాన లక్ష్మి అలంకరణలో అమ్మవారు



కూసుమంచి: పెరికసింగారంలో అన్నదానం



నేలకొండపల్లిలో..

కొనసాగుతున్న బతుకమ్మ సంబురాలు

బతుకమ్మ వేడుకలు ఘనంగా సాగుతున్నాయి. ఈ మేరకు ఆదివారం ఐదోరోజు అట్ల బతుకమ్మను పూజించారు. ఈ సందర్భంగా మహిళలు రకరకాల పూలతో బతుకమ్మలను తయారు చేశారు. పలు కార్యాలయాలు, కూడళ్లు, దేవాలయాలకు బతుకమ్మలను తీసుకొచ్చి వాటి చుట్టూ కోలాటాలు, నృత్యాలు చేస్తూ పాటలు పాడారు. ఐదో రోజు సందర్భంగా అట్లను నైవేద్యంగా సమర్పించారు. అనంతరం చెరువులు, కుంటల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

– సాక్షి నెట్‌వర్క్



ఖమ్మంఅర్బన్: 6వ డివిజన్‌లో బతుకమ్మ ఆడతున్న మహిళలు



10వ డివిజన్‌లో..



వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ..



ఖమ్మం సహకారనగర్: టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో..



ఖమ్మంగాంధీచౌక్: విజయనగర్ కాలనీలో కోలాటం ఆడుతున్న మహిళలు..



కూసుమంచి: చౌటపల్లిలో..